క్లుప్తంగా

ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి

గుండాల: తమకు సమాచారం ఇవ్వకుండా అవమానపరిచే మండలాభివృద్ధి అధికారి సత్యనారాయణ తమకు వద్దని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ముక్తి సత్యం, జెడ్పీటీసీ వాగబోయిన రామక్కలు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ ప్రియాంక ఆలకు వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులైన తమకు ఎటువంటి అర్హత లేదని గతంలో మనోభావాలు దెబ్బతీశాడని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై కనీస సమాచారం ఇవ్వడం లేదని వినతిలో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్రలో భాగంగా సుందరయ్యనగర్, కుంకుడుచెట్ల గుంపు తదితర ప్రాంతాల్లో పర్యటించి వరంగల్, హైదరాబాద్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మణుగూరు వైస్‌ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు వెంకట్రావు గౌడ్, కనకయ్య, బాజీ, తరుణ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, నాయకులు సామా శ్రీనివాస్‌రెడ్డి, బీరం సుధాకర్‌రెడ్డి, కటుకూరి శ్రీనివాస్‌రావు, రామకృష్ణ, మధుసూదన్, కృష్ణ, మహబూబ్ పాషా, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సంస్మరణ సభ

భద్రాచలంటౌన్: విప్లవ జీవితంలో మూడు దశాబ్దాలు కొనసాగి క్రమశిక్షణ గల జీవితాన్ని గడిపిన వ్యక్తి పీవీ శ్రీనివాస్ ఆదర్శనీయుడని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం పీవీ శ్రీనివాసరావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి భద్రాచలం నియోజకవర్గంలో విద్యార్థి, యువజన ఉద్యమాలలో ధైర్యంగా, మిలిటెంట్‌గా పనిచేసిన నాయకుడు శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పీవీ సతీమణి స్వర్ణ జ్యోతి, కృష్ణారెడ్డి, ఏజే రమేష్, యలమంచి రవికుమార్, గడ్డం స్వామి, కారం పుల్లయ్య, బ్రహ్మచారి, వెంకటరెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

ములకలపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండీ.యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు దాసుల పుష్పావతి, శారద, లలిత, మేక జ్ఞానమ్మ, లక్ష్మి, పద్మావతి, ఉషారాణి, నల్లి భాగ్యమ్మ, తిరుపతమ్మ, చుక్కమ్మ పాల్గొన్నారు.

కొత్తగూడెం, పాలేరు స్థానాలకు దరఖాస్తు

అశ్వాపురం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుండగా.. మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, ఐకార్ మెంబర్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం, పాలేరు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీకి సిద్ధమని మంగళవారం తన బయోడెటాతో దరఖాస్తు అందజేశారు.

మధ్యాహ్న భోజన వర్కర్ల వినతి

గుండాల: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆళ్లపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకురాలు సరస్వతి, ముత్యాలు మట్లాడుతూ.. 2022లో ప్రకటించిన వేతనం రూ.3వేలు అమలు చేయాలని, పెంచిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న 9, 10 తరగతుల మెస్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగమణి, లక్ష్మీనర్సమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' వర్తింపజేయాలి

అన్నపురెడ్డిపల్లి: అర్హులందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మధుకు వినతపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గృహలక్ష్మి పథకానికి ప్రభుత్వం అనేక నిబంధనలు విధించి, పేద ప్రజలను ఇబ్బందులకు గురుచేస్తోందన్నారు. నాయకులు బాణోత్ భీముడు, ముద్రగడ వెంకటేశ్వర్లు, భీంరెడ్డి రాంరెడ్డి, షేక్‌నాగులమీరా, వెంకన్న, లక్ష్మీనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చరిత్రను వివరించి సేవలను కొనియాడారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను నిర్వహించి పాఠాలను బోధించారు. – సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: అచ్చితాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థుల సన్మానం..



అన్నపురెడ్డిపల్లి: రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మణుగూరురూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సీఐ బాలాజీ వరప్రసాద్



భద్రాచలంటౌన్: రిటైర్డ్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న త్రివేణి స్కూల్ ఉపాధ్యాయులు



ములకలపల్లి: ప్రభుత్వ కళాశాలలో గురుపూజోత్సవం..



అశ్వారావుపేట: ఉపాధ్యాయినికి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు



అశ్వాపురం: రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం



బూర్గంపాడు: ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు



గుండాల: హైస్కూల్ హెచ్‌ఎంను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



తిప్పనపల్లిలో ఎమ్మెల్యే మెచ్చాను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

చంద్రుగొండ: మండలంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటించారు. మండల సరిహద్దు అయిన మద్దుకూరు గ్రామశివారులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొలత పూజలు చేశారు. ఆపై మద్దుకూరు, దామరచర్ల, అయన్నపాలెం, తిప్పనపల్లి, రేపల్లెవాడ, తుంగారం, గానుగపాడు గ్రామాల్లో పర్యటించి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. సెర్ప్ ఆధ్వర్యంలో రైతులకు అద్దెకు ఇచ్చే వ్యవసాయ పరికరాల స్టోర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామాలను ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందు వరుసలో ఉంచినట్లు తెలిపారు. ఇంకా పెండింగ్ పనులుంటే సీఎం సూచనల మేరకు రెండు నెలల కాలంలో పూర్తి చేస్తామన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌పార్టీలో చేరబోతున్నారు కదా అని విలేకరులు అడిగిన ప్రశ్నను ఆయన సమాధానం దాట వేశారు.

ఎన్నికల ప్రచారాన్ని తలపించిన పర్యటన..

మండలంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటన ఎన్నికల ప్రచారాన్ని తలపించింది. మునుపెన్నడూ లేనివిధంగా మండల నాయకత్వం పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించారు. అడుగడుగునా ఎమ్మెల్యేకు నీరాజనాలు పలికారు. తిప్పనపల్లి గ్రామంలో ప్రవేశించిన మెచ్చాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూపతి శ్రీనివాసరావు, ఎస్కే రసూల్ గజమాలను క్రేన్ ద్వారా ఎమ్మెల్యేకు వేశారు. పర్యటనలో తహసీల్దార్ సాదియాసుస్తాన, ఎంపీడీఓ రేవతితోపాటు బీఆర్ఎస్ నాయకులు దార వెంకటేశ్వరరావు, ఎస్కే రసూల్, భూపతి శ్రీనివాసరావు, సత్తి నాగేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, వి.బాబురావు, సూరా వెంకటేశ్వరావు, సీహెచ్ రామరాజు, ఉప్పతల ఏడుకొండలు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

అశ్వారావుపేట: ఒకే కుటుంబం వారు ఘర్షణ పడి పరస్పరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారంవారిగూడేనికి చెందిన అల్లం సత్యవతిని ఆమె అత్తామామలు అల్లం సుబ్బమ్మ, తాతారావు, బావ అల్లం రమేష్ సోమవారం రాత్రి దూషించి, కొట్టినట్లు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంలో అల్లం తాతారావు, సత్యవతి భర్త తన చిన్నకుమారుడు అల్లం సురేష్ తనను దూషించి, కొట్టినట్లు ఫిర్యాదు చేశాడు. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలోని కేవీఆర్ పంక్షన్ హాల్ ఎదుట మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కొండబత్తుల వెంకన్న బైక్‌పై మొండికుంట వస్తుండగా మణుగూరు వైపు వెళ్తున్న స్కార్పియో బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకన్నకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో భద్రాచలంలో ఆస్పత్రికి తరలించారు. బైక్‌ను ఢీకొట్టిన స్కార్పియో వాహనం వేగంగా వెళ్లిపోగా స్థానికులు వెంబడించి బీజీకొత్తూరు వద్ద ఆపారు.

నేటి బీఆర్ఎస్ నాయకుల పర్యటన రద్దు

భద్రాచలం: బీఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్సీ తాతా మధు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణల బుధవారం భద్రాచలంలో పర్యటించాల్సి ఉండగా రద్దు అయింది. బుధవారం ఈ పర్యటన సందర్భంగా ర్యాలీకి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. కాగా భారీ వర్షాల కారణంగా పర్యటన వాయిదా పడిందని, పర్యటన వివరాలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

మణుగూరురూరల్: సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, లాభాల వాటాలో 35శాతం ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, రవికుమార్, సాయిప్రకాష్‌చారి, శ్రీనివాసరావు, రవి, సందీప్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, షకీల్, అలీ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలతోనే పయనం

ములకలపల్లి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాటలోనే తాము పయనిస్తామని బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పర్వతనేని అమర్‌నాథ్, కరుటూరి కృష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు పువ్వాల మంగపతి స్పష్టం చేశారు.

రాజుపేటశివారు పామాయిల్‌తోటలో మంగళవారం ఏర్పాటు చేసిన తుమ్మల అనుచరుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేసిన తుమ్మల విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరు కలచివేస్తోందని అన్నారు. నాయకులు చిలకపాటి జైచందర్‌రావు, పుష్పాల చందర్‌రావు, శనగపాటి రవి, కొమ్మరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సొసైటీ మాజీ అధ్యక్షుడు కృష్ణ

ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు



దుమ్ముగూడెం: సీతారాంపురం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం సీఎస్ఐ పాఠశాలలో సమగ్ర శిక్షణా అభియాన్ ద్వారా ఫిజియోథెరపిస్ట్ కనకనాగు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాగిణి, సతీష్‌లు మాట్లాడుతూ.. నరాల బలహీనత, కండరాల క్షీణత, ఆర్థోపెడిక్ మొదలగు ఇబ్బందులు కలిగిన ఒకటి నుంచి 15 సంవత్సరాల పిల్లలందరూ ఈ ఫిజియోథెరపీ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. సీఎస్ఐ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, దివ్యాంగులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

పర్ణశాల, ఆర్లగూడెం, నర్సాపురం ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్లు రాజేష్, ఉషారాణి, జ్యోతిల ఆధ్వర్యంలో మంగళవారం చిన్ననల్లబల్లి, కాశీనగరం, సీతారాంపురం గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది మోహబూబ్, వీరభద్రం, ఈశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట

బూర్గంపాడు: గ్రామాల సమగ్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్, మోరంపల్లిబంజర, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో రూ.1.40 కోట్ల నిధులతో నిర్మించిన 28 సీసీ రోడ్లను మంగళవారం ఆయన ప్రారంభించారు.

తహసీల్దార్ కార్యాలయంలో 40మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఆయా కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజారావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు సిరిపురపు స్వప్న, భూక్యా శ్రావణి, భూక్యా దివ్యశ్రీ, యడమకంటి ఝాన్సీలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ సునీల్, మండల ఏఈ వెంకటేశ్వరరావు, కామిరెడ్డి రామకొండారెడ్డి, కుందురు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం తహసీల్దార్ రమాదేవి అధ్యక్షతన 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రెండు పథకాల్లో భాగంగా నేటి వరకు 13 లక్షల మందికి చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు నాగమణి, రాజేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ వీరభద్రం, రైతు బంధు సమితి కన్వీనర్ గజ్జల లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు బాణోత్ శారద, మర్రి మల్లారెడ్డి, కోడి కృష్ణవేణి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాగా, మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురానికి చెందిన మురికిపూడి నాగరాజు, ఉసికెల సతీష్, గద్దల సునిల్, చిప్పలపల్లి రమేష్, అరవింద్‌లు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేగా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



బూర్గంపాడు: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాంతారావు

నిర్లక్ష్యంగా పాఠశాల నిర్వహణ

మణుగూరురూరల్: మణుగూరులోని చేపలమార్కెట్ ఏరియాలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిర్వహణ తీరు నిర్లక్ష్యంగా, అభ్యంతరకరంగా ఉంది. మొదట్లో తల్లిదండ్రులతో ఆకర్షణీయ మాటలు చెప్పి అడ్మిషన్ అయ్యేలా ప్రవర్తించే యాజమాన్యం.. పిల్లలు చేరాక పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోంది. ఈ పాఠశాల నిర్వాహకులు అధిక ఫీజులు వసూలు చేస్తూ.. విద్యార్థులను చూసుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక స్థాయిలోని చిన్న పిల్లల జాగ్రత్తలు తెలుసుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు మధ్యమధ్యలో రావడం ఎక్కడైనా సాధారణం. కానీ ఈ పాఠశాలలో తల్లిదండ్రులను లోపలికి రానివ్వరు. ప్రవేశం లేదని, వారి విషయం మేం చూసుకుంటామని దురుసుగా సమాధానం చెబుతుండడం గమనార్హం. అంత చిన్న పిల్లల ఆలనా పాలనా చూసుకునేందుకు కనీసం మధ్యాహ్న భోజన సమయంలో కూడా వదలకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహిస్తున్నారు. నిర్వహణ లోపాల గుట్టు బయటపడుతుందనే ఉద్దేశ్యంతో అనుతించడం లేదా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, విద్యార్థుల మధ్య చోటుచేసుకునే చిన్న చిన్న ఘటనల్లో కూడా ఉపాధ్యాయులు, యాజమాన్యం తమకేమీ పట్టనట్టు వ్యవహస్తున్నట్లు తెలిసింది. ఈ మధ్యకాలంలో విద్యార్థులు మధ్య జరిగిన ఓ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే... నిర్లక్ష్య సమాధానం చెప్పిటనట్టు సమాచారం. యాజమాన్యం బాధ్యతాయుతంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రియాంక

అన్నపురెడ్డిపల్లి: ఆరోగ్య మహిళ క్లినిక్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్‌సీలో నిర్వహించిన ఆరోగ్య మహిళ క్లినిక్‌లో పలువురి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలకు పలు అంశాల పై తగిన సూచనలు, సలహాలు చేశారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, సీహెచ్ఓ పూలమ్మ, హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఎస్ నాగేశ్వరరావు, రాందాస్, కిరణ్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తా..

దమ్మపేట: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు, పొంగులేటి ప్రధాన అనుచరుడు జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం నియోజకవర్గంలో అభ్యర్థిగా ఎవరిని ప్రకటించిన పార్టీ గెలుపు కోసం కష్టపడతానన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోటగిరి సత్యంబాబు, చిన్నశెట్టియుగంధర్, పర్వతనేని ప్రసాద్, యర్రగొర్ల రాధాకృష్ణ, రావురవిశంకర్, చామర్తి గోపిశాస్త్రి, సాయిల నర్సి, పగడాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జారే ఆదినారాయణ

పంటకాలువ కాదు.. సీసీ రోడ్డు

ములకలపల్లి: మండల కేంద్రంలో డ్రైయినేజీ నిర్వహణలో లోపాలకు ఈ చిత్రం ప్రతిరూపం. స్థానిక గ్రోమోరు షాప్ ఎదుట ఉన్న సీసీ రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. చూడడానికి ఇలా పంట కాలువను తలపిస్తోంది. ఈ మురుగునీటితో సమీపంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సీసీ రోడ్డుపై పారుతున్న మురుగు

ఆశా వర్కర్ల నిరసన



గుండాల: వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

ములకలపల్లి: ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలని తెలంగాణా ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మంగపేట పీహెచ్‌సీ ఎదుట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి, వైద్యాధికారి సాయికల్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నిమ్మల మధు, కీసరి జయ, కొర్రి పద్మ, నల్లి సుజాత, అన్నవరపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుండాల: ఆశా వర్కర్లకు వేతనం రూ.18 వేలు చెల్లించాలని కోరుతూ మంగళవారం గుండాల, ఆళ్లపల్లి మండలాల పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వజ్జ సుశీల మాట్లాడుతూ.. ఆశాల పలు రకాల సమస్యలపై ఈనెల 11న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతర వైద్యాధికారి మనీష్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అబ్దుల్ నబి, వెంకటమ్మ, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, రమాదేవి, సోజ, వినోద, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.